**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

**తేది : ఫిబ్రవరి 2, 2017.**

**బాలూనాయక్ కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.**

**- సిపిఐ(యం)**

ప్రైవేటు కార్ల కంపెనీ షియో కోసం అనంతపురం జిల్లా పెనుగొండ మండలంలో 2,200 ఎకరాల భూముల్ని బలవంతంగా సన్న, చిన్నకారు రైతుల నుండి సేకరించడాన్ని మానుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వ దుందుడుకు చర్యల వల్ల ఈ రోజు పెనుగొండ ఆర్డీవో కార్యాలయంలో చనిపోయిన బాలూ నాయక్ కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది.

కార్ల కంపెనీకి తమ భూములు ఇవ్వబోమని మాల్యాజిపల్లి తండాకు చెందిన గిరిజనులు ప్రభుత్వానికి తేల్చి చెప్పినా ప్రభుత్వం ఖాతరు చేయలేదు. గతంలో ఈ జిల్లాలో వివిధ పేర్లతో సేకరించిన వేలాది ఎకరాల భూమి ఖాళీగా ఉన్నది. ఆ భూమిని ఉపయోగించుకోకుండా అదనంగా బలవంతపు భూసేకరణకు పూనుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే, పెనుగొండ ఆర్డీవో కలిసి ఈ రోజు ఆర్డీవో ఆఫీసులో బలవంతంగా రైతులను ఒప్పించడానికి చూడడం చట్టవ్యతిరేకం. ఆ ప్రాంత భూమి మార్కెట్ విలువ ఎకరా రూ. 25 నుండి రూ. 32 లక్షలు ఉంది. కానీ ప్రభుత్వం ఎకరానికి కేవలం 10.5 లక్షలు మాత్రమే నష్టపరిహారం ఇస్తామని రైతులు అంగీకరించకపోయినా వారి అకౌంట్‌లలో డబ్బులు జమచేసి భూమిని స్వాధీనం చేసుకుంటామని ప్రకటించడం 2013 భూసేకరణ చట్టానికి వ్యతిరేకం. అధికారుల ప్రకటనతో తీవ్ర మనోవేదనకు గురయిన బాలూనాయక్ హాలు నుండి బయటకు వచ్చి అక్కడే కుప్ప కూలి చనిపోయారు. ఈయనకు 6.5 ఎకరాల భూమి ఉంది. ఎంతో డబ్బు ఖర్చు పెట్టి మూడు బోర్లు వేసిన భూమిని ప్రభుత్వం లాక్కుంటామని చెప్పడంతో కుటుంబానికి ఆధారం పోతుందని, తనకున్న ముగ్గురు ఆడపిల్లల భవిష్యత్తును తలుచుకుని ఆందోళన చెందారు. ఈయన మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తోంది. చట్ట వ్యతిరేకంగా జరిగే భూసేకరణను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి